www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇల్లు మంజూరు చేయాలి



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 242 | శుక్రవారం | 31- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## భార్యను చంపి.. తనను తాను



తొలిఅడుగు, భోపాల్: సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్ తన భార్యను గన్‌తో కాల్చి చంపాడు. ఆ తర్వాత తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. బంగ్రాసియా ప్రాంతంలోని సీఆర్పీఎఫ్ బేస్‌లో 35 ఏళ్ల రవికాంత్ వర్మ జవాన్‌గా పనిచేస్తున్నాడు. మిస్రోడ్ ప్రాంతంలోని అద్దె ఫ్లాట్‌లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. కాగా, బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సీఆర్పీఎఫ్ జవాన్ రవికాంత్ ఫోన్ చేశాడు. తన భార్య రేణు వర్మను కాల్చి చంపినట్లు చెప్పాడు. ఆ తర్వాత తనను తాను కాల్చుకున్నాడు. మరోవైపు పోలీసులు వెంటనే ఆ

2

## తొలి చిత్రానికి సంతకం చేసిన మోనాలిసా



తొలిఅడుగు, న్యూఢిల్లీ : మోనాలిసా భోస్లే.. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ పేరే మార్మోగిపోతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి రాత్రికి రాత్రే సెన్సేషన్‌గా మారిపోయిన విషయం తెలిసిందే. ఏకంగా బాలీవుడ్ చిత్రంలో నటించే ఆఫర్ వచ్చింది. తాజాగా ఆమె తన తొలి చిత్రానికి సంతకం చేసింది. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వనున్నట్లు దర్శకుడు సనోజ్ మిశ్రా

2

## తెలంగాణ సచివాలయంలో భద్రతా లోపం



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ సచివాలయంలో భద్రతా లోపం బయటపడింది. సచివాలయంలో ఫేక్ ఐడితో ఓ వ్యక్తి దొరికాడు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా చెప్పుకుంటూ సదరు వ్యక్తి బిల్డప్ ఇస్తున్నాడు. నకిలీ ఉద్యోగి కదలికలు అనుమానంగా ఉండడంతో సెక్రటేరియట్ సిఎస్ఓ దేవిదాస్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ నిఘా ఉంచి పట్టుకుంది. ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా ఫేక్ ఐడి కార్డుతో చలామణి అవుతున్నాడు. భాస్కర్ రావుకు సహకరించిన డ్రైవర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మైనార్టీ డిపార్ట్మెంట్ సెక్షన్ ఆఫీసర్ వి ప్రశాంత్, డ్రైవర్ రవిలు ఫేక్ ఐడీ కార్డు తయారు చేసి భాస్కర్ రావు ఇచ్చినట్లు ఎస్పిఎఫ్ ఇంటెలిజెన్స్ గుర్తించింది.

### నయా ఉస్మానియాకు

## నేడు సీఎం శంకుస్థాపన



2

### - అంతర్జాతీయ ప్రమాణాలతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం

తొలిఅడుగు, హైదరాబాద్ : ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం గోషామహల్ స్టేడియంలో శంకుస్థాపన చేయనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవనంలో 30 విభాగాలు 2 వేల పడకలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి విభాగంలో ఒక్కో ఆపరేషన్


## తొక్కిసలాటపై సుప్రీం కోర్టులో పిటిషన్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ

2

## అత్యాచారం కేసులో కాంగ్రెస్ ఎంపీ అరెస్టు



తొలిఅడుగు, లక్నో : కాంగ్రెస్ ఎంపీ రాకేశ్ రాథోడ్‌ను యూపీ పోలీసులు అరెస్టు చేశారు. సీతాపూర్ ఎంపీగా ఉన్న ఆయనపై అత్యాచార ఆరోపణలపై కేసు నమోదు

2

## స్థానిక సంస్థల ఉప ఎన్నికలపై కౌంటర్ దాఖలు చేస్తాం





తొలిఅడుగు, హైదరాబాద్ : వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు ఉపఎన్నికలు నిర్వహించే అంశంపై

2

### వక్ఫ్ బోర్డు సీఈవోను

## తొలగించండి



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈవోను తక్షణమే తొలగించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని

2

# ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

- 2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలి
- కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోం
- దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం
- కేంద్ర మంత్రి కుమారస్వామి



తొలిఅడుగు, అమరావతి : విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరుగదని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి కుమారస్వామి మరోసారి స్పష్టం చేశారు. ప్లాంట్‌ను పునరుద్దరించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఇటీవల కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ ప్రకటించిన అనంతరం తొలిసారిగా విశాఖకు వచ్చిన మంత్రి కుమారస్వామితో పాటు మరో మంత్రి శ్రీనివాస వర్మకు ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇద్దరు మంత్రులు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత

2

## భార్యను చంపి.. తనను తాను

మొదటిపేజీ తరువాయి ఇంటికి చేరుకున్నారు. జవాన్, అతడి భార్య రక్తపు మడుగులో పడి ఉండటం చూశారు. వారి పిల్లలైన రెండున్నర ఏళ్ల కుమార్తె, ఆరేళ్ల కుమారుడు ఒక గదిలో ఏడుస్తుండటాన్ని గమనించారు. కాగా, మృతదేహాల దగ్గర పడి ఉన్న సర్వీస్ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం భోపాల్ ఎయిమ్స్‌కు తరలించారు. ఈ కేసుపై దర్యాప్తు కోసం సీఆర్పీఎఫ్ సహాయాన్ని కోరతామని పోలీస్ అధికారి వెల్లడించారు.

## తొలి చిత్రానికి సంతకం చేసిన మోనాలిసా

మొదటిపేజీ తరువాయి ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన స్వయంగా మోనాలిసా ఇంటికి వెళ్లారు. తాను ఆఫర్ చేసిన చిత్రంలో నటించేందుకు ఆమె నుంచి అంగీకార పత్రంలో సంతకం తీసుకున్నారు. ఇక చిత్రీకరణకు ముందు ముంబైలో మోనాలిసాకు యాక్టింగ్ నేర్పించనున్నారు. ఈ చిత్రంలో రాజ్‌కుమార్ రావు సోదరుడు అమిత్ రావు నటిస్తున్నట్లు టాక్. కుంభమేళాలో మోనాలిసా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది. తల్లిదండ్రులకు సాయంగా మోనాలిసా కూడా చిన్నతనం నుంచే పూసల దండలు అమ్ముతున్నది. ఈ క్రమంలోనే మహాకుంభమేళా సందర్భంగా పూసల దండలు అమ్ముకోవడానికి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చింది. అక్కడే మోనాలిసా అమాయకపు మొహం, కాటుక దిద్దిన తేనె కళ్లు చూసి కొంతమందికి ముచ్చటేసింది. దీంతో ఆమె ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఆమె గురించి అందరికీ తెలిసింది. ఆ ఫొటోలు చూసిన వారు కూడా మోనాలిసా అందానికి ఫిదా అయ్యారు.

## స్థానిక సంస్థల ఉప ఎన్నికలపై కౌంటర్ దాఖలు చేస్తాం




మొదటిపేజీ తరువాయి కౌంటర్ దాఖలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల పదవులకు పంచాయతీరాజ్ శాఖ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంటూ 2023 మార్చి 6న హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. తాజాగా ఈ పిటిషన్ తాత్కాలిక చీఫ్ జస్టిస్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. కౌంటర్ దాఖలు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ తరపు న్యాయవాది మరో మూడువారాలు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో విచారణ మార్చి 5కు వాయిదా పడింది. మొత్తం స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు తీరిపోవడంతో ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండటం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.

## వక్ఫ్ బోర్డు సీఈవోను తొలగించండి

మొదటిపేజీ తరువాయి ఆదేశించింది. నాలుగు నెలల వ్యవధిలోగా అర్హులైన అధికారిని పూర్తిస్థాయి సీఈవోగా నియమించాలని స్పష్టంచేసింది. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర వక్ఫ్‌బోర్డుకు ఆదేశాలు జారీచేసింది. వక్ఫ్ చట్టం–1995లోని సెక్షన్ 23 ప్రకారం వక్ఫ్ ప్రస్తుత సీఈవో నియామకం జరగలేదని తప్పుపట్టింది. వక్ఫ్ బోర్డు ఎండీ అసదుల్లాను తక్షణమే పూర్తిస్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవి నుంచి తొలగించాలని న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసీవో నియామకం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. తాత్కాలిక సీఈవోగా షేక్ లియాఖత్ హుస్సేన్‌ను కొనసాగించవచ్చని వెల్లడించారు. కొత్త సీఈవో నియామకం వక్ఫ్ బోర్డు చట్టంలోని సెక్షన్ 23కు లోబడి ఉండాలని స్పష్టం చేశారు. గోల్కొండకు చెందిన మహ్మద్ అక్బర్ దాఖలు చేసిన కోర్టు ధికార పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ ఉత్తర్వులను జారీచేసింది. అడిషనల్ కలెక్టర్ హోదాలో ఉన్న అసదుల్లా వక్ఫ్ బోర్డు సీఈవోగా కొనసాగేందుకు అవసరమైన అర్హతలు లేవని పిటిషనర్ వాదించారు. అసదుల్లా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టరని, ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ స్థాయి కంటే తకువ హోదాతో ఉన్నారని, ఆయన నియామకం వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 23కు అనుగుణంగా లేదని చెప్పారు. ముస్లిం అధికారులు తగిన సంఖ్యలో లేనందున 35 ఏండ్లపాటు ప్రభుత్వ సేవలందించిన ప్రస్తుత ఎండీ అసదుల్లాను సీఈవోగా నియమించేందుకు ఆమోదం తెలిపామన్న వక్ఫ్ బోర్డు వాదనలను హైకోర్టు తోసిపుచ్చింది.

# ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీతో ప్లాంట్ సమర్థ నిర్వహణ అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కుమార స్వామి మాట్లాడారు. 2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. ప్రస్తుతం 35వేల కోట్ల అప్పులుగా ఉన్న ప్లాంట్‌ను పరిరక్షించేందుకు తాము అధికారంలోకి రాగానే రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందజేసామన్నారు. జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

మొదటి, రెండు విడతలుగా విడుదల చేసిన నిధులతో బ్లాస్ట్ ఫర్నేస్ మొదలు పెట్టాం , దీంతో ఉద్యోగులు, కార్మికులు సమర్థవంతంగా పనిచేయడంతో కేంద్రం మరో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చింది. ఇచ్చిన నిధులను ఏ విధంగా ఖర్చు చేసి స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి గురువారం సందర్శించామని తెలిపారు. వచ్చే జూన్, జులైలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోం

ఈ సంవత్సరాంతంలోగా ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోమని అన్నారు. ప్లాంట్‌ను ఎలాగైనా పరిరక్షించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. సెయిల్‌లో కలపడమా, ప్రభుత్వ పరంగా నడపడమా అనేది భవిష్యత్‌లో తెలుస్తుందని అన్నారు.

# తొక్కిసలాటపై సుప్రీం కోర్టులో పిటిషన్

మొదటిపేజీ తరువాయి సంఘటనపై ఉత్తరప్రదేశ్ బాధ్యత వహించాలంటూ తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అందులోకోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలు ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు నేపథ్యంలో తొక్కిసలాటపై యూపీ ప్రభుత్వం స్టేటస్ రిపోర్టును సమర్పించాల్సి ఉంటుంది.

# అత్యాచారం కేసులో కాంగ్రెస్ ఎంపీ అరెస్టు

మొదటిపేజీ తరువాయి కావడంతో అదుపులోకి తీసుకున్నారు. సీతాపూర్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతుండగానే ఆయనను అరెస్టు చేసినట్లు సమాచారం. భారీ పోలీస్ భద్రత నడుమ ఆయనను కోర్టుకు తీసుకెళ్లారు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాలుగేళ్లుగా తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపిస్తూ ఓ మహిళ జనవరి 17 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనతో మాట్లాడిన కాల్ రికార్డింగ్స్‌ను సైతం పోలీసులకు సమర్పించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో బుధవారం ఉదయమే ఎంపీ రాథోడ్ అలహాబాద్ హైకోర్టు లఖ్‌నవూ బెంచ్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా, న్యాయస్థానం తిరస్కరించింది. రెండు వారాల్లోగా సెషన్స్ కోర్టులో లొంగిపోవాలని సూచించినట్లు సమాచారం. అంతకు ముందు ఇదే కేసులో ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసినా తిరస్కరణకు గురైంది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన నివాసం వద్దకు భారీ బందోబస్తుతో వెళ్లిన



పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు.

# అమెరికాలో ట్రక్కు ఢీకొని హైదరాబాదీ విద్యార్థి మృతి

తొలిఅడుగు, న్యూయార్క్: హైదరాబాద్‌కు చెందిన 28 ఏళ్ల మొహమ్మద్ వాజిద్.. అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మసాచుసెట్స్‌లోని ప్లైమౌత్ కౌంటీలో జనవరి 28వ తేదీన ఆ ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ అతని స్వస్థలం. అమెరికాలోని ఎన్ఆర్ఐ మైనార్టీ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు అతను. చికాగోలో అతను మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు.

వాజిద్ సెమీ ట్రక్కు డ్రైవ్ చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. క్రాసింగ్ స్టాప్ సైన్ వద్ద ఆగకుండా అతని ట్రక్కు దూసుకెళ్లింది. ఆ వేగంతోనే మరో ట్రక్కును ఢీకొట్టింది. వాజిద్ వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. ఆస్పత్రికి తీసుకెళ్లినా.. వాజిద్ మృతిచెందినట్లు తేల్చారు. మరో ట్రక్కు నడిపిస్తున్న డ్రైవర్ తిమోతీ విల్సన్ క్షేమంగా ఉన్నాడు. ప్రమాద సమయంలో స్వల్పంగా మంటలు వ్యాపించాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో వాజిద్ దిగిన ఫోటోను తెలంగాణ కాంగ్రెస్ కార్యదర్శి షాహబుద్దీన్ తన ట్విట్టర్‌లో పోస్టు చేశారు.



# నయా ఉస్మానియాకు నేడు సీఎం శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి థియేటర్, ఆధునిక సదుపాయాలతో ఆస్పత్రిని నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ ఆస్పత్రి భవనం నమూనా చిత్రాన్ని గురువారం విడుదల చేశారు. వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్‌తో 'ఉస్మానియా ఆసుపత్రి' ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. కోట్ల మంది ప్రజల కోసం 30 లక్షల స్క్వేర్ ఫీట్ల కెపాసిటీతో హాస్పిటల్ బిల్డింగ్స్ నిర్మాణం కాబోతోంది. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు.. రెండు ఫ్లోర్లలో సెల్లార్ పార్కింగ్ వ్యవస్థ.. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు.. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు.. ఇలా ఇంకా ఎన్నో అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కొత్త ఉస్మానియా హాస్పిటల్ రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రానుంది. హాస్పిటల్ నిర్మాణంపై అధికారులతో సెక్రటేరియెట్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ"% ఉస్మానియా ఆసుపత్రికి పునర్వైభవాన్ని తీసుకొస్తాం. 26.30 ఎకరాల విస్తీర్ణంలో 32 లక్షల స్క్వేర్ ఫీట్ సామర్థ్యంతో హాస్పిటల్ భవనాలు ఉంటాయి. హాస్పిటల్‌లో మొత్తం 2 వేల పడకలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం 22 డిపార్ట్‌మెంట్లు ఉండగా.. అదనంగా మరో 8 డిపార్ట్‌మెంట్లు కొత్త ఉస్మానియాలో ప్రారంభిస్తాం. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నస్టిక్ సేవలను ఒకేచోట అందుబాటులో ఉండేలా చూస్తున్నాం. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీ సేవలు ఉంటాయి. ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉన్నాయి' అని చెప్పారు.స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు ఉంటాయని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. ప్రతి గదిలో గాలి, వెలుతురు ఉండేలా డిజైన్లు చేయాలని అధికారులకు సూచించామన్నారు. రెండు ఫ్లోర్లలో సెల్లార్ పార్కింగ్ వ్యవస్థ, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నలువైపులా రోడ్లు, అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నస్టిక్ సేవలు, పేషెంట్ అండ్ అటెండెంట్ల కోసం ఆస్పత్రి ఆవరణలోనే ధర్మశాల, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్ ఉంటాయని తెలిపారు. ఉన్న 38 ఎకరాల స్థలంలో 26.30 ఎకరాలను హాస్పిటల్ కోసం ఇచ్చిన పోలీస్ డిపార్ట్‌మెంట్, గోషామహల్ ప్రజలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ నిర్మాణంలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని అధికారులకు మంత్రి ఆదేశించారు.

# వెల్గటూరు గ్రామంలో ప్రభుత్వ విప్ పర్యటన

తొలి అడుగు, ధర్మపురి, జనవరి 30 : వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రానున్న శివరాత్రి సందర్భంగా కోటిలింగాల గ్రామంలోని కోటేశ్వర ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మెగా కంపెనీ నిర్మించబోయే బట్టలు మార్చుకునే షేడ్,టాయిలెట్లు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస్ రావు,మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శైలెందర్ రెడ్డి మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మెగా కంపెనీ వారు దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టాయిలెట్లు,బట్టలు మార్చుకునే షేడ్ నిర్మిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నామని దానికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న మేము సహకరిస్తామని సాధారణంగా ఏ ప్రాంతంలోనైనా ఒక ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే సీఎస్ఆర్ నిధులను ఆ ప్రాంత అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనను కేటాయించాలని, సీఎస్ఆర్ నిధులను మెగా కంపెనీ యాజమాన్యానికి కూడా ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి, కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ క్షేత్రల అభివృద్ధికి కేటాయించాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాంధీ మార్గం ప్రతీ విద్యార్థి అనుసరించాలి : కల్నల్ మాచర్ల భిక్షపతి

– గాంధీని అవమానిస్తే దేశాన్ని అవమనించినట్టే : బిజ్జాల నవీన్




తొలిఅడుగు, జనగాం, జనవరి 30 : జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో జెడ్పి హెచ్ యస్ పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లిహెచ్ ఎం నాగరాని అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా ప్రజా వైద్యులు కల్నల్ డా. మాచర్ల భిక్షపతి, ఆర్య వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ పాల్గొని మహాత్మ గాంధీ శాంతి, అహింసలతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, కఠోర దీక్ష, సత్ప్రవర్తనతో చాదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, సాగర్, నరేష్, ప్రవీణ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్పరాజు గూడెం లో సిసి రోడ్లు పరిశీలించిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 30 : గ్రామంలో జరుగుతున్న డ్రైనేజీ పనులు సీసీ రోడ్ల పనితీరును పరిశీలించారు. లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగ ర రోషన్ కుమార్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అక్కడ ఉన్న కూటమి నాయకులను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో నిర్మిస్తున్న డ్రైనేజీ సిసి రోడ్లు క్వాలిటీతో పనులు చేయాలని కాంట్రాక్టర్లకు వివరించారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు మండల జిల్లా కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ చేర్మెన్ ను కలిసిన పోతుగంటి అశోక్ పోతుగంటి శంకర్

తొలిఅడుగు, కడ్తాల్, జనవరి 30 : కల్వకుర్తి నియోజకవర్గం :కడ్తాల్ మండలం నుండి ఎస్సీ కార్పొరేషన్ చేర్మెన్ నాగరి ప్రీతం చంగిచర్లలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ సంబందించిన పలు విషయాలను చర్చించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్మాస్ పల్లి మాజీ సర్పంచ్ శంకర్ కల్వకుర్తి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ తుమ్మలూరు పురుషోత్తం తలకొండపల్లి మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏదుల శంకర్ పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 30 :మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం పట్టణంలో వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి జంగారెడ్డిగూడెం పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన ఆర్యవైశ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య రాక్షస పాలన నుండి నరసింహ అనే ఆయుధంతో భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఎందరో త్యాగధనుల ప్రాణ త్యాగంతో వచ్చిన స్వాతంత్ర ఫలాలను నేడు మనం అనిపిస్తున్నామని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి శాంతియుత ఉద్యమాలతో భారతీయులలో చైతన్యం కలిగించి బ్రిటిష్ వారు మన దేశాన్ని వదిలిపోయేలా చేశారని ఈ సందర్భంగా మహాత్మా గాంధీని స్మరించారు. ఈ కార్యక్రమంలో బలరాం రాంబాబు వందన వెంకటేశ్వరరావు టీవీప రామ తారకం దోపగుంట్ల బాపిరాజు గొల్లపూడి శ్రీనివాసరావు, ఇమ్మడి బాల భాస్కర్, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఈసీజీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

తొలిఅడుగు, సిద్దిపేట, జనవరి 30 : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిటీ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలోని ఉచిత ఈసీజీ క్యాంపు ఫిబ్రవరి నెల తొమ్మిదవ నుంచి 25వ తారీకు వరకు ఈసీజీ క్యాంపును వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి .ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్.. శ్రీకాంత్ కోరారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇల్లు మంజూరు చేయాలి

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 30 : వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ,( సిపిఐ) ఏలూరు 28వ డివిజన్ శాఖ కార్యదర్శి మా ఊరి విజయ బి కే ప్రసాద్, ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పేదవాళ్లకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలు మూడు సెంట్లు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి ఎన్నికలు ఎనిమిది నెలలు గడుస్తున్నా పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని దిశగా గత ప్రభుత్వం మంజూరు చేసిన పట్టణ ప్రాంతాల్లో సెంటు భూమిని రెండు సెంట్లుగా మార్పు చేసి పట్టాలు జారీ చేసి వారికి ఇళ్ల స్థలాలు అందజేయాలని, అలానే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు.

అలానే టిట్కో ఇళ్లకు సంబంధించిన నిర్మాణం పూర్తయిన వాటిని మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు తక్షణమే అందించాలని ఇంకా అనేకమంది, ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఇల్లు మంజూరు కానీ లబ్ధిదారులందరికీ ఇల్లు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన పూర్తి చేసిన ఆర్జీలను జిల్లా కలెక్టర్ గారిచే అందించే కార్యక్రమంలో లబ్ధిదారులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు తక్షణమే అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇల్లు మంజూరు చేసి ఊర్లు నిర్మిస్తున్నామని ప్రగతి బాలు పలకడమే తప్ప పేదవాడికి సొంత ఇంటిని అందించడంలో విఫలం చెందిందని, విమర్శించారు. గత మూడు రోజులుగా అర్జీల నమోదు అనేకమంది తమకు సొంత ఇల్లు మంజూరు కాలేదని అనేకసార్లు దరఖాస్తు చేసిన ప్రభుత్వాలు స్పందించలేదని చెబుతుంటే గత ప్రభుత్వం ఎవరికీ ఇల్లు మంజూరు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తక్షణమే ఇంటిని నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సమితి కార్యదర్శి ఉప్పలూరి హేమ, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బేబీ, సమితి సభ్యులు బండ్ల కనకదుర్గారావు, బి శ్రీదేవి, గొర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ కార్మికుల పని దినాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎల్ ఎన్ టీ చైర్మన్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 30 : భారతదేశ కార్పొరేట్ శక్తులు ఉద్యోగ కార్మిక వర్గం పై వారానికి 90 గంటలు పని చేయాలి అంటూ అనూషత వ్యాఖ్యలు చేసిన ఎల్ ఎన్ టి చైర్మన్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం అనగా30-01-2025 తేదీన ఏలూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగినది. తదనంతరం మీటింగ్ జరిగినది ఈ సమావేశానికి ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, ఐ ఎఫ్ టు యు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు అధ్యక్షతన వహించగా,

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కె.వి రమణ మాట్లాడుతూ ... భారత కార్పొరేట్ శక్తులు ఉద్యోగ కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని భారతదేశ పార్లమెంట్ సభ్యులు ఈ వ్యాఖ్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలో ఉన్న కార్మిక వర్గ హక్కులను కించపరిచే విధంగా కార్పోరేట్ శక్తులు వ్యవహార శైలికి భారతదేశ ఉద్యోగ కార్మికులు ఒక సమస్యల ఉద్యమాన్ని చేపట్టవలసిన అవసరం ఉందని ఆనాడే కార్మిక చట్టాలను పటిష్టం చేసుకోవడం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర కార్మిక మంత్రులు, కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడం సరైనది కాదని, మంత్రులు స్పందించి కార్పొరేట్ శక్తుల అనుచిత వ్యాఖ్యలపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ ... వారానికి 9 గంటల పని చేయాలి కార్మికులు అని కార్పొరేట్ శక్తులు చెప్పడం అంటే, ఆ మాటలకు ప్రజాస్వామ్యాన్ని చట్టాలను ఉల్లంఘించడమే, మనదేశంలో నిర్మాణ ప్రదేశాలలో కాంట్రాక్టు లేదా, ఔట్సోర్సింగ్ పై పని చేసే యువకులు మెట్రో రైలు వంతెనలు ట్రక్కులు వేయడం కొన్ని తయారీ మరియు సేవా రంగాల్లో పనిచేసేవారు పదిమంది 12 గంటలు ఇంకా పైగానే తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు అని అన్నారు. ఆ పని విధానాలే చట్టరీత్యా నేరమని, వాటిపై అధికారులు సరైన పర్యవేక్షణ లేక కార్మికుల శ్రమ దోపిడీకి గురవుతున్నారని వాటిపై కార్మిక కమిషనర్లు పర్యవేక్షణ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ కోణాల్లో ఆలోచన చేయాలని తెలియజేశారు. ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధ వెంకటరావు మాట్లాడుతూ పని గంటలు పెంపుదల సిద్ధాంతం కార్మికుల ముందస్తు మరణానికి దారి తీస్తుంది. ఇది దేశం కోసం అనడం కంటే, కార్పొరేట్ల కోసం అని అర్థం,%వాచీ% చైర్మన్ ప్రకటనకు వ్యతిరేకంగా, కార్మిక మంత్రి మౌనం వహించడం సిగ్గుచేటు, ఇది పరోక్షంగా సమితి తెలపడమే, పని గంటలు పెంచడం లేకుండా పని



చేయించడం, వల్ల కార్మికుల జీవితాన్ని మృత్యువైపునెట్టడమే అవుతుందన్నారు. కావున %వాచీ% చైర్మన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్మిక హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్ లను బే సరితక రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మరో కార్మిక పోరాటాన్ని వివరతరణం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

%వీనావా% హాలు వద్ద నుండి ఎర్రజెండాలు చేత పట్టుకుని ప్రదర్శనగా బయలుదేరి పెరుగు చెట్టు సెంటర్ పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద నుండి ఎమ్మార్వో కార్యాలయమునకు నినాదాలతో కార్మిక వర్గం కదం తొక్కుతూ జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం తాసిల్దార్ కార్యాలయం సూపర్డెంట్ వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు %వాచీ% చైర్మన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, మెమోరాండం పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు అనుబంధ జట్టు కార్మిక సంఘ సహాయ కార్యదర్శి ఘంటసాల రాంబాబు, కోశాధికారి ముంగం అప్పారావు, ఏలూరు హమాలి ముఠా కార్మిక సంఘం ప్రెసిడెంట్ దూల వీరి నాయుడు, కూరగాయల ముఠా ప్రెసిడెంట్ వీరభద్రం, దాన వరప్రసాద్, నారాయణ గోపతి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది

– శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ – బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 30 : చింతలపూడి నియోజకవర్గంలోని రాఘవపురం పంచాయతీ డి ఎన్ రావు పేటకు చెందిన ఉప్పుల వెంకట దుర్గారావు, 1,01,080,00( అక్షరాల ఒక లక్ష ఒక వెయ్యి 80 రూపాయలు ) లింగపాలెం మండలంలోని ఏ గోకవరం గ్రామానికి చెందిన కన్నీటి వెంకటలక్ష్మి లకు రూ69,348,00( అక్షరాల 69 వేల 348 రూపాయలు ) అనారోగ్యం బారినపడి పోనుకునేందుకు వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేసిన చెక్కులను శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేల్పుగొండ లో మహాత్మా గాంధీకి ఘన నివాళులు




తొలి అడుగు, టేక్మాల్ జనవరి30 : మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వేల్పుగొండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకులు మాట్లాడుతూ ... గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతీ ఒక్కరు గాంధీజీ చూపిన బాటలో నేటితరం యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం అబ్రహం, అబ్బనీ సాయిలు, ప్రేమ్ కుమార్, మూడ నర్సింలు, అబ్బనీ యోగేందర్, బేగరి ప్రశాంత్, తుపాకీ లక్ష్మణ్, మూడ భూమయ్య, మూడ పకీర సుధాకర్, కలాలి రమేష్ గౌడ్, మూడ పోచయ్య, బోయిని భూమయ్య, సొంగ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు డొకురి ప్రభాకర్ రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేత

తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 30 : కల్వకుర్తి నియోజకవర్గం : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లివెల్జాల్ లో ఫిబ్రవరి 7, 8, 9, తేదీలలో జరిగే శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏ భగవాన్ రెడ్డి , డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మరియు నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, నాయకులు, బి నర్సింహులు, ఎం.ఏ.అజీజ్, జి, జనార్ధన్ రెడ్డి బి. యాదగిరి, సభావాత్ రాజేందర్ నాయక్, నుకం శేఖర్, తుమ్మ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



# కీలక ఖనిజాల మిషన్‌కు రూ.34,300 కోట్లు

తొలిఅడుగు, జాతీయ ప్రాధాన్యత ఉన్న అరుదైన రాగి, లిథియం, నికెల్, కోబాల్ట్ వంటి 24 కీలక ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం జాతీయ కీలక ఖనిజాల మిషన్ (ఎన్‌సీఎం) పేరుతో ప్రత్యేక జాతీయ మిషన్ ఏర్పాటు చేసిం ది. బుధవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. ఈ కీలక ఖనిజాల దిగుమతులను తగ్గించి, స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ మిషన్ ద్వారా వచ్చే ఏడేళ్లలో రూ.34,300 కోట్లు ఖర్చు చేయనున్నట్టు కేంద్ర సమాచార, ప్రసారా ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఇందు లో రూ.18,000 కోట్లు ప్రభుత్వ రంగ సంస్థలు, రూ.16,300 కోట్లు ప్రైవేటు సంస్థలు పెట్టుబడు లు పెడతాయన్నారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న వాహనాల్లో దాదాపు 90 శాతం పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలతో నడుస్తూ, పెద్ద ఎత్తున పర్యావరణా న్ని కలుషితం చేస్తున్నాయి. విద్యుత్ వాహనాల ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. అయితే ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీలతో పాటు పవన విద్యుత్ కేంద్రాల టర్బైన్లు, విద్యుత్ పరికరాలు, సరఫరాల్లోనూ ఈ ఖనిజాలది కీలక పాత్ర. ప్రస్తుతం మన దేశంలో ఈ ఖనిజ నిక్షేపాలు, నిల్వలు చాలా తక్కువ.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

యుజిసి మార్గదర్శకాల రచ్చ!

ఉన్నత విద్యలో సంస్కరణల ఆవశ్యకతను నొక్కిచెబుతూ జాతీయ విద్యావిధానం చేసిన సిఫార్సుల మేరకు ఆ దిశగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) వేసిన తొలి అడుగే వివాదాస్పదంగా మారింది. వర్శిటీలు, కాలేజీల్లో నియామకాలు, పదోన్నతులలో కీలకమార్పులను సూచిస్తూ చేసిన పలుసూచనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. 'విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లెక్చరర్లు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతుల కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు' పేరిట యుజిసి రూపొందించిన ముసాయిదా దీనికంతటికీ కారణం. ఈ ముసాయిదాలోని అనేక సూచనలు ఆహ్వానించదగినవే అయినప్పటికీ, కీలకమైన అంశాలు వివాదాలకు తావిచ్చేవిగా ఉండటంతో పలు రాష్ట్రాలనుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. యుజిసి రూపొందించిన ముసాయిదాకు అంగీకార ముద్రపడితే, దేశంలోని కేంద్రీయ, డీమ్డ్, రాష్ట్ర, ప్రైవేట్ వర్శిటీలన్నింటికీ ఈ మార్గదర్శకాలు శిరోధార్యమవుతాయి. వైస్ చాన్సలర్ల పదవీ కాలాన్ని ఐదేళ్లకు పెంచడం, అన్ని వర్శిటీలలో పిహెచ్‌డి మూల్యాంకనానికి ఒకే పద్ధతిని అనుసరించేలా చర్యలు తీసుకోవడం, ఉన్నత విద్యాసంస్థలు ప్రతి సెమిస్టర్‌కు 15 వారాల పాటు పని చేయడం వంటి పలు ప్రతిపాదనలు సమంజసమైనవే. అయితే యుజిసి ముసాయిదాలో వైస్ చాన్సలర్ల నియామక ప్రక్రియపై చేసిన మార్పులు, చేర్పులు వివాదానికి దారితీస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు యూనివర్శిటీ వైస్ చాన్సలర్ పదవికి పదేళ్లు ప్రొఫెసర్‌గా పనిచేసిన సమర్థుడైన, నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యావేత్తలు అర్హులు. యుజిసి తాజా ముసాయిదా ప్రకారం ఇకపై కాలేజీ ప్రిన్సిపాల్, యూనివర్శిటీ వైస్ చాన్సలర్ల నియామకం కోసం దేశవ్యాప్తంగా వార్తాపత్రికల్లో ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. అభ్యర్థులలో పోటీతత్వాన్ని పెంచే ఈ నిబంధన బాగానే ఉన్నా, ఉన్నత విద్యారంగంతో ఏమాత్రం సంబంధం లేనివారిని సైతం వైస్ చాన్సలర్లుగా నియమించవచ్చనే ప్రతిపాదన ఆందోళన కలిగిస్తోంది. విద్యావేత్తలు వైస్ చాన్సలర్లయితే వర్శిటీ అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయగలుగుతారు. ఈ నిబంధనను మార్చి, ఏ రంగంలోనివారైనా ఈ పదవిని చేపట్టవచ్చునని ముసాయిదాలో పేర్కొనడం వెనుక కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించవలసి వస్తోంది. పైగా వైస్ చాన్సలర్ల ఎంపికకు సెర్చ్ కమిటీ ఏర్పాటునుంచి, నియామకం వరకూ పూర్తిగా గవర్నర్లకే అధికారం ఉంటుంది. దీనిపై బిజెపియేతర రాష్ట్రప్రభుత్వాలు భగ్గుమంటున్నాయి. యూనివర్శిటీలపై పెత్తనం చెలాయించేందుకు యుజిసిని కేంద్రం పావుగా వాడుకుంటోందని, విసిలుగా సంఘ్‌పరివార్ సభ్యుల్ని నియమించుకునేందుకు ఇది ఒక ఎత్తుగడ అంటూ ధ్వజమెత్తుతున్నాయి. తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాలు యుజిసి ముసాయిదాపై తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తుతున్నాయి. తమిళనాడు, కేరళ మరో అడుగు ముందుకు వేసి, యుజిసి ముసాయిదాను నిరసిస్తూ చట్టసభల్లో తీర్మానాలు సైతం చేశాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు లేవనెత్తుతున్న సందేహాలకు, అవి విసురుతున్న సవాళ్లకు జవాబు ఇవ్వవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాల కోసం కేంద్రం ఖర్చు చేస్తున్నదేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులే యూనివర్శిటీలకు ప్రధాన వనరు. అధ్యాపకుల జీతభత్యాలు, నిర్వహణ వంటివన్నీ రాష్ట్ర ప్రభుత్వాలే చూసుకుంటున్నాయి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్. ఆయా రాష్ట్రాలలోని వర్శిటీలకు చాలాకాలంగా గ్రాంట్లు మంజూరు చేయడం లేదు. ప్రభుత్వ వర్శిటీలకు పైసా కూడా ఖర్చు చేయని కేంద్రం రెగ్యులేషన్ల పేరిట వాటిపై పెత్తనం చెలాయించేందుకు పూనుకోవడమేమిటన్న ప్రశ్న సహేతుకమైనదే. స్వాతంత్ర్యానంతరం విద్యను రాష్ట్రాల జాబితాలో చేర్చినా, ప్రణాళికలు, బోధనా పద్ధతుల్లో వ్యత్యాసాలు పెరిగిపోయిన దృష్ట్యా 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలోకి మార్చారు. అయినప్పటికీ, రాజ్యాంగం ప్రకారం సమన్వయం, విద్యాప్రమాణాల ఏర్పాటుకే కేంద్ర ప్రభుత్వ అధికారం పరిమితం. వర్శిటీలకు సంబంధించి ఎక్కువ అధికారాలు రాష్ట్రప్రభుత్వాలకే దఖలుపడ్డాయి. కాదని, వాటిపై కేంద్రం అధికారం చెలాయించజూస్తే, రాష్ట్రప్రభుత్వాలు న్యాయస్థానాలను ఆశ్రయించవలసిన అగత్యం ఏర్పడుతుంది. అంతకుమించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణాత్మక వైఖరి ఉన్నత విద్యకు, విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా పరిణమించే ప్రమాదం ఏర్పడుతుంది. ముసాయిదాలో మార్పు చేర్పులకు విద్యావేత్తలు, ప్రజలనుంచి సూచనలను యుజిసి ఆహ్వానించిన నేపథ్యంలో ప్రధానమైన లోటుపాట్లను సవరించి, ఉన్నత విద్యను మరింత మెరుగుపరిచే దిశగా ముందడుగు వేయడం అత్యంత ఆవశ్యకం.

# పాత్రికేయుడి పిండి లింగం సేవలు చిరస్మరణీయం



తొలి అడుగు, టేక్మాల్, జనవరి 30 : టేక్మాల్ మండల పరిధిలోని టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద టేక్మాల్ గ్రామానికి చెందిన పిండి లింగం ఆంధ్రజ్యోతి విలేకరి గత ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించాడు. నేడు లింగం ఆరవ వర్ధంతి సందర్భంగా టేక్మాల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో మండలంలోని వివిధ పార్టీల ముఖ్య నేతలతో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ... గతంలో ఆయన ఎన్నో వార్త కథనాలు రాసి విలేకరులకు ధైర్యాన్ని నింపిన వ్యక్తిగా చిరస్మరణీయంగా గుర్తుండిపోయాడని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు గౌరవ అధ్యక్షులు ఆనంద్ కుమార్, అధ్యక్షులు బోయిన యాదయ్య, సీనియర్ పాత్రికేయులు, కంది భాగయ్య, ప్రెస్ క్లబ్ పాలకవర్గం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, సుధాకర్ సార్ నిమ్మ రమేష్ భక్తుల వీరప్ప, షేక్ మజార్, సత్యనారాయణ, తలారి అవినాష్, సాగర్, నాయకోటి భాస్కర్, రవిశంకర్,అశోక్, బొబ్బిలి సుధాకర్, పాపయ్య, సిద్దయ్య, చింత రవి తదితరులు పాల్గొన్నారు.


# క్రైస్తవులకు ఎటువంటి ఇబ్బది వచ్చిన అండగా ఉంటా.

**– ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావులి**



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 30 : మండపేట క్రైస్తవులకు ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కారం చూపేందుకు తాను ఎల్లప్పుడూ ముందు వరసలో వుంటానని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట స్టేట్ బ్యాంక్ వద్ద పాస్టర్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు బిషప్ డాక్టర్ దానియేలు పాల్ ఆధ్వర్యంలో జరుగుతున్న పెంతేకోస్తు క్రైస్తవ మహా సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మండపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాళ్ళను నిర్మించుకున్న ఘనత టీడీపీదేనన్నారు. పూర్తయిన నిర్మాణాలను సైతం గత వైసిపి ప్రభుత్వం ప్రారంభించకుండ నిలిపివేసిందన్నారు. మూడు మండలాల్లోనూ మైనార్టీ కోటా లో క్రైస్తవులకు టీడీపీ ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యుల పదవులను కేటాయించడం జరిగిందన్నారు. మండపేట మున్సిపల్ కౌన్సిల్ లోనూ ఇదే విధంగా కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే డేనియల్ పాల్ సూచనలు మేరకు పలు క్రైస్తవుల సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. భవిష్యత్ లోనూ పరిష్కారం చేయడం జరుగుతుందని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే వేగుళ్ళ తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, టీడీపీ యువనేత కుమార్ బాబు, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మందపల్లి దొర బాబు, ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపకులు బుంగ సంజయ్ మాదిగ లు వేదిక వద్దకు రాగా వీరందరినీ డానియేలు పాల్ ఆధ్వర్యంలో దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూలి జయరాజు మాదిగ, ఉండ్రాసపు అర్జున్ మాదిగ, గాలింకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మోదుకూరు ఊడుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్న యువ నాయకులు సంజీవ్



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 30 : మోదుకూరు ఆలమూరు మండలం మోదుకూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ ఊడుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా గురువారం తీర్థ మహోత్సవం సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ యువ నాయకులు బండారు సంజీవ్, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వంటిపల్లి పాపారావు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతర%శీ% అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# పలువురికి ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ...



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 30 : కపిలేశ్వరపురం. మండపేట పట్టణం, కపిలేశ్వరపురం, మండపేట మండలాలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 4వ వార్డు కు చెందిన కోడూరి లక్ష్మి కుటుంబ సభ్యులను, 17వ వార్డులో రిమ్మలపూడి తులసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండపేట మండలం, పాలతోడు గ్రామంలో ఉప్పులూరి సోమరాజు, అప్పసాని లక్ష్మీకాంతం, ఏడిద సీతానగరం గ్రామంలో నంబూరి సూర్యకాంతం, ఏడిద గ్రామంలో హరిదాసుల లక్ష్మి, అవ్వారు వీరవెంకట సత్యనారాయణమూర్తి, యరమాటి సంఘూరావు ల కుటుంబ సభ్యులను, కపిలేశ్వరపురం మండలం, వడ్లమూరు గ్రామంలో గుణ్ణం పద్మావతి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట గుండు వీరతాతరాజు, కాటా గోపి, వల్లూరి నారాయణమూర్తి, రిమ్మలపూడి చంద్రశేఖర్, పాలచర్ల రామకృష్ణచౌదరి, రిమ్మలపూడి రాజాప్రసాద్, వేగుళ్ళ రవికుమార్, పిల్లా తాతాలు, గుణ్ణం సాయిబాబ, అన్నందేవుల సూర్యచంద్రరావు, కోడి సుబ్రహ్మణ్యం, పిల్లా శ్రీను, సరాగుల అబ్బులు, పండా వీర్రాజు, తాతపూడి లాజరు, మందపల్లి శ్రీను, ఏలేటి శ్రీరామ్, అయినంపూడి నాగరాజు, మేడిద భూషణం, మోటూరి రాజుబాబు, కమ్మెళ శివనాగరాజు, పర్వతిన వీర్రాజు, కొలుపోటి సత్యనారాయణమూర్తి, మేకా జేజిబాబు, గొడవర్తి ఎర్రబ్బు, బలుసు శ్రీను, చిట్టూరి ప్రసాద్, పలివెల దానియేలు, పదం ఆనంద్, చిలుకూరి కృష్ణ, కూర్మాన శ్యామ్, గజ్జరపు కామరాజు, పుట్టా వీరేశ్వరరావు, పుట్టా వెంకన్నబాబు, మచ్చా నాగు, పాలచర్ల శిరీష్, శెట్టి రవి, తదితర్లు పాల్గొన్నారు.

# సలీం మృతి మిస్టరీ పై విచారణ జరిపించండి

**– పెద్దాపురం డిఎస్పీకి వినతి పత్రం అందించిన కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు**

**తొలి అడుగు దినపత్రిక, కాకినాడ జిల్లా పెద్దాపురం, జనవరి 30:** జర్నలిస్ట్ షేక్ సలీం మృతి మిస్టరీ పై పోలీసులు లోతుగా విచారణ చేసి తగిన న్యాయం చేయాలని కోరుతూ సలీం కుటుంబ సభ్యులు జర్నలిస్టు సంఘ నేతలు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజుకు ఫిర్యాదు చేశారు. జనవరి 9వ తేదీన సామర్లకోట భీమేశ్వర స్వామి బ్రిడ్జి కాలువలో పడిపోయిన సలీం మృతదేహం 29వ తేదీన పాత బొంబాయి చెరువు కాలువలో మృతదేహం లభ్యం కావడం, 20 రోజులు పాటు ఆ మృతదేహం కాలువలో ఉన్నప్పటికీ కుళ్ళిపోకపోవడం, కిలోమీటర్ మేర లాకులు దాటి మృతదేహం లబ్బింగ్ కావడం వంటి అంశాలతో పాటు సలీం కాలువలో దూకేసారని చెబుతున్న ప్రత్యక్ష సాక్షి ఓ మహిళ తోపాటు మరికొందరు సలీం మృతికి కారకులు కావడం ఆయన ఆస్తిని కాల్ చేయడం వంటి అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, ఆర్టికల్ 370 రోజులు పాటు సలీం మృతదేహం గాలించకుండా పోలీసులు తాత్సారం చేయడం వంటి అంశాలను డీఎస్పీ దృష్టికి కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు స్థానికులు తీసుకువచ్చారు. కాబట్టి సలీం మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు సలీం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.

# కొలెస్ట్రాల్‌ను తొలగించే పానీయాలు

**తొలిఅడుగు, ఆరోగ్యం :** రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ ను తొలగించే పానీయాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో అల్లం ఇంకా నిమ్మరసం ఎంతగానో సహాయపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. దీని కోసం ఒక గ్లాస్ లో ఒక టీ స్పూన్ అల్లం రసం ఇంకా ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలిపి రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ ఈజీగా తొలగిపోతుంది. అదే విధంగా ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలల్లో ఒక టీ స్పూన్ పసుపు వేసి రోజూ ఉదయం పూట పరగడుపున తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల పాలల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఇంకా యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఉపయోగపడతాయి. అలాగే కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వెల్లుల్లి కూడా మనకు ఎంతో సహాయపడుతుంది. రక్తాన్ని పలుచగా చేసి రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. ఒక గ్లాస్ నీటిలో ఒక టీ స్పూన్ తేనె ఇంకా రెండు వెల్లుల్లి రెబ్బల చూర్ణాన్ని వేసి కలిపి పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా తగ్గుతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ ను



తగ్గించడంలో ఉసిరికాయ రసం కూడా బాగా తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒక పెద్ద ఉసిరికాయ నుండి తీసిన రసాన్ని ఒక కప్పు నీటిలో కలిపి రోజూ ఉదయం పూట పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల ఖచ్చితంగా చాలా మంచి ఫలితం ఉంటుంది. అలాగే ఉసిరి, బిభితకీ, హరితకి అనే త్రిఫలాల నుండి తయారు చేసిన త్రిఫలా చూర్ణాన్ని తీసుకోవడం వల్ల కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు ఖచ్చితంగా అదుపులో ఉంటాయి.ఒక కప్పు వేడి నీటిలో ఒక టీ స్పూన్ త్రిఫలా చూర్ణాన్ని వేసి 5 నుండి 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తరువాత ఈ టీని వడకట్టి తాగాలి. ఇలా తాగడం వల్ల కూడా ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఇక అశ్వగంధ టీ ని తయారు చేసుకుని తాగడం వల్ల కూడా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఒక కప్పు వేడి నీటిలో ఒక టీ స్పూన్ అశ్వగంధ పొడిని వేసి 5 నుండి 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తరువాత ఈ టీని వడకట్టి పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఈ విధంగా ఈ పానీయాలను తయారు చేసుకుని తాగడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్యల నుండి చాలా ఈజీగా బయటపడవచ్చు.

## వ్యాయామం ఆరోగ్యానికి గొప్ప వరం?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యకరమైన ఇంకా సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఇంకా అలాగే సాధ్యమైనంత ఎక్కువ కాలం తమ వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయాలని కోరుకుంటారు.అయితే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అనేది మాత్రం జీవితకాలంలో మనం అలవర్చుకోగల ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటి. ఈ వ్యాయామం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, చాలా దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేస్తుంది. రెగ్యులర్ వ్యాయామాలు మెదడు ఆరోగ్యానికి కూడా చాలా సహాయపడతాయి. డిప్రెషన్, డిమెన్షియా ఇంకా అల్జీమర్స్ వ్యాధి వంటి మానసిక ఆరోగ్య సమస్యలను కూడా చాలా దూరంగా ఉంచవచ్చు. చురుకైన జీవనశైలితో ఇంకా వృద్ధాప్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవటం సాధ్యమవుతుంది.శారీరక శ్రమ అనేది ఖచ్చితంగా మన ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. అలాగే మానసిక స్థితికి నిద్ర నాణ్యత ఇంకా శక్తిని పెంచుతుంది.అలాగే నడవటం, సైక్లింగ్ చేయడానికి బయలుదేరినప్పుడు రోజులో నెలకొన్ని ఒత్తిడి తొలిగిపోతుంది. వ్యాయామం చేసే వ్యక్తులకు గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, స్ట్రోక్ ఇంకా కొన్ని క్యాన్సర్‌లు వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని కొన్ని అధ్యయనాలు రుజువు చేస్తున్నాయి. ఇది ముందస్తు మరణం ప్రమాదాన్ని కూడా ఈజీగా తగ్గిస్తుంది. ఇంకా అలాగే వ్యాయామం అధిక ఒత్తిడిని దూరం చేస్తుంది. ఎందుకంటే వ్యాయామం చెయ్యడం వల్ల కార్టిసాల్ , ఒత్తిడి హార్మోన్ తగ్గుతుంది.వ్యాయామం అనేక విధాలుగా మన ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది మీ గుండెను ఈజీగా రక్షిస్తుంది. గుండెపోటు ఇంకా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.అలాగే ఇది వాపును తగ్గిస్తుంది. ఇంకా హార్మోన్లను సమతుల్యం చేస్తుంది, అందువలన రొమ్ము ఇంకా అలాగే ఇతర సాధారణ క్యాన్సర్లను ఈజీగా తగ్గిస్తుంది.వ్యాయామం ద్వారా రక్త ప్రసరణ కూడా బాగా పెరుగుతుంది. ఇక పెరిగిన సర్క్యులేషన్ వల్ల వచ్చే ఎక్కువ శక్తి అనేది స్థిరమైన వ్యాయామం లైంగిక జీవితాన్ని ఈజీగా ప్రేరేపించగలగుతుంది.వ్యాయామం వలన మెదడు చాలా మెరుగ్గా పని చేస్తుంది. వ్యాయామం జ్ఞాపకశక్తి, అభ్యాసం, ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది.

# బొప్పాయి చెట్టు పెంచుతున్నారా..?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** వాస్తు.. నేటి కాలంలో ప్రతి ఒక్కరి జీవితంలోనూ వాస్తు ప్రధాన అంశంగా మారింది. ఇల్లు, ఆఫీసు, పని చేసే ప్రదేశం అన్ని చోట్ల తప్పనిసరిగా వాస్తును దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇల్లు ఏ దిక్కున నిర్మించుకోవాలి. ఇంట్లో ఏ వస్తువు ఎక్కడ పెట్టాలి. ఇంటి ముందు ఎలాంటి చెట్లు పెంచుకోవాలి. ఇంటి ప్రవేశ ద్వారాం, గేట్ దగ్గర ఎలా ఉండాలి..? ఎలాంటి మొక్కలు, చెట్లు పెంచుకోవచ్చు...? ఇలాంటి చాలా విషయాలు వాస్తు శాస్త్రంలో ప్రస్తావించబడ్డాయి. అయితే, ఇంటి ముందు బొప్పాయి చెట్టు పెంచితే ఏమవుతుందో తెలుసా..? ప్రతి ఒక్కరూ ఇంటిని అందంగా ఉంచుకోవటానికి ఇష్టపడుతుంటారు. ఇందులో భాగంగా చాలా మంది ఇంట్లో వివిధ రకాల మొక్కలు, చెట్లను నాటుతుంటారు. ఇంట్లో చెట్లు, మొక్కలు పెంచితే ఆ ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ ప్రవాహిస్తుంది. కానీ, కొన్ని మొక్కలు ఇంటి ఆవరణలో పెంచకూడదని చెబుతుంటారు. అవి మీకు ప్రతికూల ఫలితాలను ఇస్తాయని నమ్ముతారు. అలాంటిదే బొప్పాయి చెట్టు. వాస్తు శాస్త్రం ప్రకారం.. బొప్పాయి చెట్టు ఇంటి ముందు ఉండటం మంచిది కాదని చెబుతారు. ఒకవేళ పొరపాటున ఎప్పుడైనా విత్తనం పడి చెట్టు మీ ఇంటి ముందు పెరిగితే ఆ మొక్కను పీకి వేరే చోట నాటాలని వాస్తు శాస్త్రనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే.. ఇంటి ముందు బొప్పాయి చెట్టును నాటితే దాంతో మీరు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు.

వాస్తు నిపుణులు చెబుతున్న మేరకు..ఇంటి ముందు బొప్పాయి చెట్టు పెంచటం వల్ల ఆ ఇంట్లో ప్రశాంతత, సంతోషాలు దూరం అవుతాయని అంటున్నారు. అందుకే ఇంటి ముందు బొప్పాయి చెట్టును నాటకూడదని అంటున్నారు. అయితే, దీని వెనుక ఓ బలమైన కారణం ఉందని చెబుతున్నారు. వాస్తు శాస్త్రం ప్రకారం.. బొప్పాయి చెట్టు పూర్వీకుల నివాసంగా భావిస్తారు. అందుకే ఈ చెట్టును ఇంటి దగ్గర, ఇంటి ముందు నాటకూడదని అంటున్నారు.. అంతేకాదు ఇంటి ముందు, ఇంటి ఆవరణలో బొప్పాయి మొక్కను నాటడం వల్ల పిల్లలకు ఎప్పుడూ బాధలు వస్తాయని అంటున్నారు. అందుకే ఇంటి ముందు బొప్పాయి చెట్టును నాటడం మంచిది కాదని అంటున్నారు. అంతేకాదు.. వాస్తు ప్రకారం.. ఇంటి చుట్టు ముట్టూ కూడా బొప్పాయి చెట్టును నాటకూడదని అంటున్నారు. ఎందుకంటే బొప్పాయి చెట్టు అశుభానికి సంకేతంగా భావిస్తారు. ఇంటి ఆవరణలో బొప్పాయి మొక్కను నాటితే ఇంట్లో ఎప్పుడూ డబ్బు కష్టాలు వెంటాడుతాయని చెబుతున్నారు. అంతేకాదు, ఇంట్లో ఎప్పుడూ గొడవలు, చికాకులు కలుగుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సల్మాన్‌తో రెండో చిత్రం

తొలిఅడుగు, సినిమా అగ్ర కథానాయిక రష్మిక మందన్నకు చేతినిండా సినిమాలున్నాయి. ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ భాషల్లో మొత్తం ఐదు సినిమాల్లో నటిస్తున్నదీ భామ. అయితే అవన్నీ తుదిదశ చిత్రీకరణకు చేరుకోవడంతో కొత్త సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నది. తాజాగా రష్మిక మందన్న హిందీలో మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగం కానుంది. సల్మాన్‌ఖాన్‌తో ఇప్పటికే 'సికందర్' చిత్రంలో నటిస్తున్న రష్మిక..ఆయనతో మరో సినిమాకు ఓకే చెప్పింది. వివరాల్లోకి వెళితే.. షారుఖ్‌ఖాన్ 'జవాన్'తో హిందీలో బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్నారు తమిళ దర్శకుడు అట్లీ. ఈ విజయంతో బాలీవుడ్ అగ్ర హీరోలు ఆయనతో సినిమాలు చేయడానికి ఉత్సాహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సల్మాన్‌ఖాన్‌తో అట్లీ ఓ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇందులో రష్మిక మందన్న కథానాయికగా ఖరారైందని ముంబయి మీడియాలో వార్తలొస్తున్నాయి. సల్మాన్‌ఖాన్‌తో దేశం గర్వించబోయే సినిమా తీయబోతున్నానని ఇటీవల దర్శకుడు అట్లీ ఓ ఇంటర్వ్యూలో చెప్పడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే హైప్ క్రియేట్ అయింది. ఇక సల్మాన్‌ఖాన్, రష్మిక మందన్న జంటగా మురుగదాస్ దర్శకత్వంలో రూపొందుతున్న 'సికందర్' మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# రాజులమ్మ జాతరకి రంగం సిద్ధం

తొలిఅడుగు, సినిమా నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీవాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. అల్లు అరవింద్ సమర్పణలో తెరకెక్కిన ఈ చిత్రం ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను వైజాగ్‌లోని రామాటాకీస్ రోడ్డులోని శ్రీరామ పిక్చర్ ప్యాలెస్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో నాగచైతన్య మాట్లాడుతూ,' ఏడాదిన్నర నుంచి నా లైఫ్‌లో నిజమైన తండేల్ అల్లు అరవిందే. నేను జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటా. వైజాగ్ విషయానికి వస్తే .. ఏ సినిమా రిలీజ్ అయినా వైజాగ్ టాక్ ఏంటి అనేది కనుక్కుంటా. ఇక్కడ సినిమా ఆడిందంటే ప్రపంచంలో ఎక్కడైనా ఆడాల్సిందే. ఈసారి యాట తప్పేదేలేదు. ఫిబ్రవరి 7న థియేటర్లలో రాజులమ్మ జాతరే' అని చెప్పారు. 'మేము ఎంత కష్టపడి తీసినా మీరు ఆదరించే స్థాయిలోనే మా ఆనందం ఉంటుంది. చందూ మొండేటి ఈ కథను అత్యద్భుతంగా మలిచి, చాలా బాగా తీశారు. సాయిపల్లవి అద్భుతంగా నటించారు. హీరో నాగచైతన్య ఏ సినిమాలోనూ ఇంతవరకు నటించని స్థాయిలో ఈ సినిమాలో నటించారు. కొన్ని సీన్స్ చూస్తే మన గుండె కరిగిపోయేలా నటించారు. ఈ సినిమాతో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అనిపించుకుంటారు. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్‌ను చించిపడేశాడు. శ్రీకాకుళంలో ఒక చిన్న ఊళ్లో జరిగిన కథను సినిమాగా తీశాం. ఉత్తరాంధ్ర వాళ్లంతా ఈ సినిమా చూసి ఆనందిస్తారనే నమ్మకం ఉంది' అని అల్లు అరవింద్ చెప్పారు.



# కొత్త ప్రాజెక్టులో వరలక్ష్మి శరత్‌కుమార్

తొలిఅడుగు, సినిమా తమిళ కథానాయిక వరలక్ష్మీశరత్‌కుమార్ మరో కొత్త ప్రాజెక్టులో నటించబోతున్నారు. ఆమె తండ్రి శరత్‌కుమార్ తమిళ ఇండస్ట్రీలో కథానాయకుడు. తండ్రి వారసత్వాన్ని అందుకున్న ఆమె తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో పలు సినిమాలు చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. కెరీర్ ప్రారంభంలో కథానాయిక పాత్రలు పోషించారు. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తున్నారు. టాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో విభిన్న పాత్రలను పోషిస్తున్నారు. గతేడాది సంక్రాంతికి విడుదలైన 'హనుమాన్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపే వచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా ఆమె అవకాశాలు వస్తున్నాయి. కొత్తగా ఆదిపర్వం మూవీ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వంలో మరో ప్రాజెక్టులో ఆమె నటించనున్నారు. సైకాలజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాలో ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.



# సమంత సిరీస్‌కి అరుదైన రికార్డ్



తొలిఅడుగు, సినిమా వరుణ్ ధావన్, సమంత ప్రధాన పాత్రల్లోల నటించిన 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్ సిరీస్ గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హిందీలో రూపొందిన ఈ వెబ్ సిరీస్‌ను పలు భాషల్లో డబ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాని అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ చేసింది. ఈ వెబ్ సిరీస్‌ను దాదాపు 170 దేశాల్లో ప్రేక్షకులు చూశారు. వందకు పైగా దేశాల్లో ఈ సినిమా కొన్ని వారాల పాటు ట్రెండ్ అయ్యింది. దాంతో అరుదైన రికార్డ్‌ను దక్కించుకోవడంతో పాటు అరుదైన గౌరవంను ఈ సినిమా సొంతం చేసుకుంది. సల్మాన్‌ని పెళ్లాడి పిల్లల్ని కనాలని కలలు కంటోంది సిటాడెల్ వెబ్ సిరీస్ నాన్ ఇంగ్లీష్ ఒరిజినల్ జాబితాలో గ్లోబల్ ర్యాంకింగ్‌లో టాప్ 10 లో చోటు దక్కించుకుంది. ఇంగ్లీష్ వెబ్ సిరీస్ కాకుండా ఇతర భాషల్లో రూపొందిన వెబ్ సిరీస్‌ల్లో అత్యధిక వ్యూస్ సొంతం చేసుకున్న వెబ్ సిరీస్ సరసన సమంత సిటాడెల్ చేరడం విశేషం. ఇంగ్లీష్‌లో వచ్చిన సిటాడెల్‌కి మంచి స్పందన రావడంతో ఇంగ్లీష్ ప్రేక్షకులు సైతం సమంత నటించిన హిందీ 'సిటాడెల్' వెబ్ సిరీస్‌ను చూసేందుకు ఆసక్తి చూపించారు. ఆ కథకు ఈ కథకు సంబంధం ఉందా అనే విషయాన్ని తెలుసుకునేందుకు చాలా మంది ఈ వెబ్ సిరీస్ చూసి ఉంటారనే అభిప్రాయం ఉంది. సలార్ -2 రిలీజ్ అయ్యేది మూడేళ్ళ తర్వాతేనా? మొత్తానికి హిందీ సిటాడెల్ వెబ్ సిరీస్‌కి అరుదైన ఘనత దక్కింది. ఇంగ్లీష్‌లోనే కాకుడా కొరియన్, స్పానిష్ ఇలా ఎన్నో భాషల్లో వెబ్ సిరీస్‌లు రూపొందుతూ ఉంటాయి. వాటన్నింటిని వెనక్కి నెట్టి హిందీ సిటాడెల్ టాప్‌లో నిలిచింది. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందిన ఈ వెబ్ సిరీస్‌లో సమంత చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సమంత అనారోగ్య సమస్యల కారణంగా దాదాపు రెండేళ్ళు సెట్స్‌పైనే ఉంది, ప్రమోషన్స్ కి సైతం చాలా సమయం తీసుకున్న ఈ వెబ్ సిరీస్‌ను గత ఏడాది నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. అప్పటి నుంచి పలు దేశాల్లో ట్రెండ్ అవుతూనే వచ్చింది. అందుకే నాన్ ఇంగ్లీష్ ఒరిజినల్ టాప్ 10 జాబితాలో చోటు దక్కించుకుంది.

# ఇలా కూడా రనౌట్ అవుతారా?



తొలిఅడుగు డెస్క్ : క్రికెట్ బ్యాట్స్‌మెన్లు విచిత్రంగా ఔట్ అవుతుంటారు. క్యాచ్, బౌల్డ్, రనౌట్ రూపంలో విచిత్రంగా ఔట్ అవుతూ ఆశ్చర్యపరుస్తారు. రనౌట్ లో బ్యాట్స్‌మెన్ల తప్పిదం, ఫీల్డర్ అద్భుత ప్రదర్శన అనేది కనిపిస్తుంది. ఇద్దరు ప్రమేయం లేకుండా రనౌట్ కావడమనేది అరుదుగా కనిపిస్తుంది. అండర్ 19 విభాగంలో దక్షిణాఫ్రికా-ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ బ్యాట్స్‌మెన్ ఔటైన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ చేస్తుండగా ఆర్యన్ క్రీజులో ఉన్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్ జాన్ రోల్స్ బంతి వేయగా ఆర్యన్ లెగ్ సైడ్ కొట్టాడు. ఫీల్డర్ జోరిచ్ వాన్ మోకాలికి బంతి తగిలి వచ్చి వికెట్లకు తగిలింది. అప్పటికే బ్యాట్స్‌మెన్ క్రీజు బయట ఉన్నాడు. ఫీల్డర్లు అప్పీలు చేయడంతో అంపైర్ ఔట్ ప్రకటించాడు. దీంతో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ షాక్ గురై మైదానం వీడాడు. తొలుత ఆ బంతి హెల్మెట్‌కు తాకిందని భావించారు. కానీ రిప్లేలో మోకాలుకు తాకినట్లు తేలింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పాపం ఇలా కూడా ఔట్ అవుతారా? అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. క్రికెట్ ప్రపంచంలో దురదృష్టమైన బ్యాటర్ ఇతడేనని కామెంట్లు చేస్తున్నారు. డెడ్ బాల్‌గా ప్రకటించాలని కొందరు నెటిజన్లు కోరుతున్నారు. ఆ బ్యాట్స్‌మెన్ దురదృష్టానికి మారుపేరుగా ఉన్నాడని కొందరు ఎగతాళి కామెంట్లు చేస్తున్నారు.

# తిలక్ వర్మకు 2వ ర్యాంక్



తొలిఅడుగు, హైదరాబాద్ : అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 తెలుగు కుర్రాడు, హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ సత్తా చాటాడు. బ్యాటర్ల విభాగంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బ్యాటర్ల జాబితాలో తిలక్ వర్మ 832 రేటింంగ్ పాయింట్ల 2వ స్థానంలో నిలువగా.. హెడ్(ఆస్ట్రేలియా) 855రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సూర్యకుమార్ యాదవ్(763పాయింట్లు) 4వ స్థానంలో ఉండగా.. జైస్వాల్ 685పాయింట్లతో 9వ స్థానంలో ఉన్నాడు. ఈ క్రమంలో టి20 టాప్-10 బ్యాటర్ల జాబితాలో ముగ్గురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకోవడం విశేషం. ఇక ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టి20లో ఐదు వికెట్ల పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టాప్-5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అంతర్జాతీయ టి20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టి20ల్లో భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో మూడో టి20లో భారత్ ఓటమిపాలైనప్పటికీ వరుణ్ చక్రవర్తి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒక స్థానం మెరుగుపరుచుకొని తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.

# కోహ్లీని చూసేందుకు భారీగా వచ్చిన ఫ్యాన్స్.. స్టేడియం వద్ద తొక్కిసలాట





తొలిఅడుగు, ఢిల్లీ : దాదాపు 13 ఏళ్ల తర్వాత టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దేశవాళి క్రికెట్ ఆడుతున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరుపున కోహ్లీ మైదానంలోకి అడుగుపెట్టారు. దీంతో కోహ్లీని చూసేందుకు స్టేడియానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చారు. దీంతో వారిని పోలీసులు కంట్రోల్ చేయలేకపోవడంతో స్టేడియం వద్ద స్వల్పంగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.రంజీ ట్రోఫీలో భాగంగా ఇవాళ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంతో రైల్వేస్ జట్టుతో ఢిల్లీ తలపడుతోంది. ఈ మ్యాచ్ లో ఆడబోతున్నట్లు ప్రకటించడంతో స్టేడియానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. దాదాపు 10 మందికి పైగా ఫ్యాన్ వచ్చారు. అయితే, ఫ్యాన్స్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ముందే గ్రహించిన ఢిల్లీ క్రికెట్ సంఘం అందుకు తగిన ఏర్పాటు కూడా చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్టేడియంలోకి ఫ్యాన్స్ తోసుకుంటూ వెళ్లే క్రమంలో కొందరు కిందపడిపోయి తొక్కిసలాట జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో ఓ భద్రతా సిబ్బంది కూడా గాయపడినట్లు తెలుస్తోంది. ముందుగానే భారీగా మోహరించిన పోలీసులు వెంటనే రంగంలోకి దిగిన పరిస్థితిని చక్కదిద్దడంతో ప్రమాదం తప్పినట్లైంది. కాగా, మ్యాచ్ విషయానికి టాస్ గెలిచిన ఢిల్లీ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో కోహ్లీ స్టేడియంలో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ఓ అభిమాని హల్ చల్ చేశాడు. ఒక్కసారిగా మైదానంలోకి దూసుకెళ్లిన అతను కోహ్లీ కాళ్లపై పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన సబ్బంది అతడిని బయటకు పంపించేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# స్విమ్మింగ్‌లో కర్ణాటకకు ఐదు స్వర్ణాలు



తొలిఅడుగు, కర్ణాటక 38వ జాతీయ క్రీడల్లో తొలిరోజు ఒక జాతీయ రికార్డు బ్రేక్ కాగా.. కర్ణాటకకు చెందిన ధీనిధి దేశింగు మూడు స్వర్ణ పతకాలతో సత్తా చాటింది. ఇక 10మీ. ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు రమిత జింధాల్-తిలోత్తమ సేన్ జంట ఫైనల్‌కు చేరుకున్నారు. బుధవారం జరిగిన 200మీ. ఫ్రీస్టైల్ స్విమ్మింగ్‌లో ధీనిధి(కర్ణాటక) ఒక 2నిమిషాల 03:24సెకన్లలో గమ్యానికి జాతీయ రికార్డును బ్రేక్ చేసి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే 100మీ. బటర్‌ఫ్లై విభాగంలోనూ ధీనిధి ఒక నిమిషం 3:62 సెకన్లలో గమ్యానికి చేరి మరో బంగారు పతకాన్ని ఖాయం చేసింది. అలాగే 4ఐ100మీ. ఫ్రిస్టైల్ రిలే విభాగంలో ధీనిధి మరో పతకాన్ని ఖాయం చేసింది. 200మీ. ఫ్రిస్టైల్‌లో భవ్య(ఢిల్లీ) 2నిమిషాల 8:68సెకన్లు, అదితి(మహారాష్ట్ర) 2నిమిషాల 09:74 రజత, కాంస్య పతకాలను చేజిక్కించుకున్నారు. ఇక 100మీ. బటర్ ఫ్లై విభాగంలో నిషా శెట్టి(కర్ణాటక) ఒక నిమిషం 4:81సెకన్లు, శ్రీసి ఉపాధ్యాయ(ఒడిషా) ఒక నిమిషం 5:20సెకన్ల రజత, కాంస్యాలను సాధించారు. ఇక పురుషుల 200మీ. ఫ్రిస్టైల్ విభాగంలో శ్రీహరి నటరాజన్(కర్ణాటక) ఒక నిమిషం 50:57సెకన్లలో గమ్యానికి చేరి తన రాష్ట్రానికి మరో పసిడి అందించాడు. అలాగే పురుషుల 4ఐ100మీ. ఫ్రిస్టైల్ రిలే విభాగంలోనూ కర్ణాటక జట్టు మరో బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. దీంతో తొలిరోజు కర్ణాటక ఏకంగా ఐదు స్వర్ణ పతకాలతో సత్తా చాటి పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

# అర్జున్ టెండూల్కర్ పై విమర్శలు..



తొలిఅడుగు, ఢిల్లీ : క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ అభిమానుల అందరీ నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. గత కొన్ని సీజన్ నుంచి ముంబై ఇండియన్స్ జట్టులో కొనసాగుతున్న సచిన్ టెండూల్కర్ కొడుకు అర్జున్ టెండూల్కర్ కి తుది జట్టు లో మాత్రం చాన్స్ దక్కలేదు. ఇక ఎప్పుడెప్పుడు అతనికి ఛాన్స్ వస్తుందా అని అభిమానులందరూ వేయికళ్లతో ఎదురు చూశారు. ఎట్టకేలకు ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ద్వారా అతనికి ఐపిఎల్ లో ఆడే ఛాన్స్ దక్కింది అన్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే అతను బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. బ్యాటింగ్లో కూడా పరవాలేదు అనిపిస్తున్నాడు అర్జున్ టెండూల్కర్. ముఖ్యంగా పవర్ ప్లే లో పరుగులు కట్టడి చేయాల్సిన సమయంలో అతని బౌలింగ్ చేసే విధానం అయితే అద్భుతంగా ఉంది అని చెప్పాలి. కానీ డెత్ ఓవర్లలో మాత్రం ఒత్తిడికి గురవుతూ ఎక్కువగా పరుగులు సమర్పించుకుంటూ ఉన్నాడు. ఇక ఇటీవల ఇలా ఏకంగా ఒకే ఓవర్లో 31 పరుగులు సమర్పించుకున్న అర్జున్ టెండూల్కర్ విమర్శలు ఎదుర్కొంటున్నాడు అన్న విషయం తెలిసిందే. ఇలా ఆడితే కష్టమేనని.. ముంబై ఇండియన్స్ పెట్టుకున్న నమ్మకాన్ని అర్జున్ వమ్ము చేస్తున్నాడు అంటూ ఎంతో మంది విమర్శలు చేస్తున్నారు. అయితే సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ప్రదర్శన పై వస్తున్న విమర్శల గురించి ఆస్ట్రేలియా మాజీ బౌలర్ బ్రెట్ లీ స్పందిస్తూ తీవ్రంగా మండిపడ్డారు. అర్జున్ టెండూల్కర్ వయస్సు ప్రస్తుతం కేవలం 23 ఏళ్లు మాత్రమే అందుకే విమర్శలను పట్టించుకోవద్దు అంటూ సూచించాడు. అర్జున్ టెండూల్కర్ ని విమర్శలు చేసేవారు. కేవలం కీబోర్డు యోధులు మాత్రమే అంటూ దుయ్యబట్టాడు. కాగా ఇటీవలే పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్లో ఒకే ఓవర్లో 31 పరుగులు సమర్పించుకున్న అర్జున్ టెండూల్కర్ ఇక డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయడానికి పనికిరాదు అంటూ విమర్శలు వచ్చాయి అని చెప్పాలి.